క్లుప్తంగా

వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

- ఎంపీ సురేష్ షెట్కార్, ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

నారాయణఖేడ్: రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి వేర్వేరు ప్రకటనలో ప్రజలను కోరారు. ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున అత్యవసరం అయితే తప్ప గృహాల నుంచి ఎవరూ బయటకు రావద్దని సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, చెరువుల వద్దకు వెళ్లకూడదని అన్నారు. ఏదైన సమస్యవస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్లు, లేదా తహసీల్దార్ కార్యాలయాలకు గానీ సమాచారం అందించాలన్నారు. సహాయక చర్యలకు అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

జై గణేష్ భక్తి సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్

పటాన్‌చెరు టౌన్: జై గణేష్ భక్తి సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్ గుప్తాను నియమించినట్లు జై గణేష్ భక్తి సమితి రాష్ట్ర వైస్ చైర్మన్ నవీన్ ముదిరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రుల్లో భాగంగా మండపాలు నిర్వాహకులు ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసి పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా చూస్తానని తెలిపారు. మట్టి వినాయకుడిని పూజిద్దాం..పర్యావరణాన్ని పరిరక్షిస్తాం అనే నినాదంతో ముందుకు సాగుతామన్నారు. తన నియమకానికి సహకరించిన జై గణేష్ భక్తి సమితి రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదకరంగా హోర్డింగ్‌లు



విద్యుత్ తీగలకు వేలాడుతున్న ఫ్లెక్సీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లు ప్రమాదకరంగా మారుతున్నాయి. వర్షాలు పడిన సమయంలో హోర్డింగ్‌లకు ఉన్న ఫ్లెక్సీలు చినిగి విద్యుత్ తీగలపై పడుతున్నాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఆలయానికి హుండీ బహూకరణ

సంగారెడ్డి : హత్నూర మండలం షేర్‌ఖాన్ పల్లి గ్రామ శివారులోని పలుకుమీది నల్ల పోచమ్మ ఆలయానికి అశోక్ నగర్ పట్టణానికి చెందిన నరసింహరాజు,రేఖ దంపతులు ఆదివారం హుండీని బహూకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.

జన్మదినం సందర్భంగా మొక్కలునాటిన బాలిక



మొక్క నాటుతున్న మధులిక

నారాయణఖేడ్: మండలంలోని బాణాపూర్ గ్రామానికి చెందిన అల్కారి దుర్గయ్య, మహేశ్వరిల కూతురు మధులిక(8) ఆదివారం తన జన్మదినాన్ని పురస్కరించుకొని 25 మొక్కలను నాటారు. గ్రామంలోని విద్యార్థులకు పలకలు, నోట్‌బుక్స్, పెన్నులు తదితర విద్యాసామగ్రిని వితరణ చేశారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

కల్హేర్(నారాయణఖేడ్): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో పీఆర్టీయూ రాష్ట్ర కార్యాలయంలో ప్రధాన కార్యదర్శిగా ప్రమాణం చేశారు. కల్హేర్ మండలం బీబీపేటకు చెందిన లక్ష్మణ్ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. కొత్తగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. జిల్లాలోని సంఘం నాయకులు లక్ష్మణ్‌ను అభినందించారు.

పటాన్‌చెరు ఘటనతో..

- ఆత్మకూర్ గ్రామంలో విషాదఛాయలు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన కల్వగూరి సుధాకర్ కుటుంబం బతుకుదెరువు కోసం పటాన్‌చెరు మండలంలోని రుద్రారం గ్రామానికి వెళ్లారు. తన భర్త మద్యానికి బానిసకావడం , ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మానసిక వేదనకు గురైన సావిత్రి(32) ముగ్గురు పిల్లలకు విషమిచ్చింది తానూ ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. ఈ విషయం తెలియడంతో స్వగ్రామమైన ఆత్మకూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆర్థిక ఇబ్బందులకు తోడు, భర్త మద్యం మనకపోవడంతో ఇటీవలె డ్రగ్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో చేర్పించారు. మానసిక ఆందోళనకు గురైన ఆమె జీవితంపై విరక్తి చెంది ఈ దారుణానికి పాల్పడింది.

ఎడతెరపి లేని వర్షం

- చెరువులకు జలకళ

జిల్లా వ్యాప్తంగా శనివారం రాత్రి నుంచి ఆదివారం సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో ఆయా ప్రాజెక్టులతో పాటు పలు గ్రామాల్లోని చెరువులు, కుంటలు, కాల్వలపై నిర్మించిన చెక్‌డ్యాంలు పూర్తిగా నిండుకొని అలుగు పారుతున్నాయి. నిండుకుండలా ఉన్న ప్రాంతాలను వీక్షించేందుకు యువకులు భారీగా తరలివెళ్తున్నారు. పలు గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. మరికొన్ని కూలిపోయాయి.



కంగ్టి(నారాయణఖేడ్): నిండుకుండలా వరద నీటితో కళకళలాడుతున్న కంగ్టి పెద్దచెరువు



జహీరాబాద్: పస్తాపూర్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న నారింజ వాగు



జహీరాబాద్: కందిపంటలో నిలిచిన వర్షం నీరు



రాయికోడ్(అందోల్) : అల్లాదుర్గం-మెటల్‌కుంట రోడ్డుపై పారుతున్న వరద నీరు



జహీరాబాద్: బూచనెల్లి వద్ద రహదారిపై నుంచి పొంగి ప్రవహిస్తున్న నారింజవాగు



మునిపల్లి(అందోల్): పొంగి ప్రవహిస్తున్న తాటిపల్లి డబ్బవాగు



ఇస్మాయిల్ ఖాన్ పేటలో నీట మునిగిన పత్తి పంట



సంగారెడ్డి : ప్రభుత్వాసుపత్రి ప్రధాన దారిలో చేరిన వర్షపు నీరు



న్యాల్‌కల్ మండలంలో..



జహీరాబాద్: మాడ్గి వద్ద కల్వర్టు వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు



ప్యారవరం గ్రామ శివారులో ప్రవహిస్తున్న వాగు ఉధృతిని పరిశీలిస్తున్న ఎస్, తహసీల్దార్, సిబ్బంది



నారాయణఖేడ్: పట్టణంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలిస్తున్న ఆర్డీఓ అశోక చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్



రామచంద్రాపురం: వెలిమెలలో కమిషనర్ సంగారెడ్డి, కౌన్సిలర్ రవీందర్‌రెడ్డి పర్యటన



పత్తి పంటలో నిలిచిన వర్షపు నీటిని తోడేస్తున్న రైతు



చిలపల్లి గ్రామ శివారులో పత్తి పంటలో నిలిచిన వర్షపు నీరు



నారాయణఖేడ్: రోడ్డుపై పారుతున్న వరద నీరు



రాయికోడ్(అందోల్) : ఉధృతంగా పారుతున్న రాయికోడ్ వాగు

పెండింగ్ డీఏలను తక్షణమే చెల్లించాలి

సంగారెడ్డి ఎడ్యుకేషన్ : పెండింగ్‌లో ఉన్న అయిదు డీఏలను ప్రభుత్వం తక్షణమే చెల్లించడంతో పాటు పీఆర్‌సీని అమలు చేయాలని రాష్ట్ర ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ వ్యవస్థాపకులు వేణుగోపాల స్వామి డిమాండ్ చేశారు. ఆదివారం పోతిరెడ్డిపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీపీటీయూ కార్య నిర్వాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వేణుగోపాల స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలో విద్యా వలంటీర్లను నియమించాలని కోరారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పీఈటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు



మాట్లాడుతున్న టీపీటీయూ వ్యవస్థాపకులు వేణుగోపాల్ స్వామి

శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, కిష్టయ్య, నరసింహమూర్తి, వీరేశం, రూప్ సింగ్, ధనరాజ్, అశోక్ కుమార్, తుల్జయ్య, వీరన్న, దయానందరెడ్డి, శ్రీధర్ గౌడ్, రాజ్ కుమార్, గీత, భాగ్యలక్ష్మి, విజయ పాల్గొన్నారు.

భారీ వర్షం.. స్తంభించిన వ్యాపారాలు

వార్డుల్లో పర్యటించిన ఆర్డీఓ, కమిషనర్

జోగిపేట(అందోల్): రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జన జీవనం స్తంభించిపోయింది. ఆదివారం ఉదయం నుంచి భారీగా వర్షం కురవడంతో వ్యాపారాలు స్తంభించాయి. చెరువులు కుంటల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. అందోల్ -జోగిపేట మున్సిపాలిటీలోని పలు వార్డులను ఆర్డీఓ పాండు, కమిషనర్ తిరుపతి, డిప్యూటీ తహసీల్దార్ మధుకర్ రెడ్డి, చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్‌లు వార్డుల్లో పర్యటించారు. పాత ఇళ్లలో నివాసం ఉన్న వారిని స్థానిక ధర్మశాలకు వెళ్లాలని, భోజన సదుపాయం ప్రభుత్వమే కల్పిస్తుందని సూచించారు. వర్షాలు తగ్గేవరకు అక్కడే బస చేసేందుకు అన్ని ఏర్పాట్లను ప్రభుత్వమే చేస్తుందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే స్థానిక ప్రజాప్రతినిధులకు లేదా అధికా




శిథిలావస్థలో ఉన్న ఇంటి యజమానితో మాట్లాడుతున్న ఆర్డీఓ పాండు

రులకు ఫోన్ ద్వారా సమాచారాన్ని ఇవ్వాలని వారు సూచించారు. ఈదురుగాలితో వర్షం కురవడంతో రోడ్డుపై చెట్టు విరిగి కిందపడడంతో విద్యుత్తు తీగలుతెగి కరెంటుకు కొన్ని గంటలపాటు అంతరాయం కలిగింది. అప్రమత్తమైన విద్యుత్ అధికారులు వెంటనే మరమతులు చేపట్టారు. వారి వెంట శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వినయ్ కుమార్, నాయకులు ఉన్నారు.

ఇష్టారాజ్యంగా వాహనాల పార్కింగ్

ఝరాసంగం(జహీరాబాద్): రహదారులపై భారీ వాహనాలను ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తుండటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటులో భాగంగా అవసరమయ్యే సామగ్రిని మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామ శివారులో డంపింగ్ చేయడానికి వచ్చిన లారీలు ఆదివారం రోడ్డుపైనే ఇష్టారాజ్యంగా ఆపారు. జహీరాబాద్ వెళ్లే దారితో పాటు మల్లయ్యగిరి ఆశ్రమానికి వెళ్లే దారిలో ఈ లారీలను ఉదయం



మల్లయ్యగిరి ఆశ్రమానికి వెళ్ళే రోడ్డుపై ఉన్న లారీలు

నుంచి రాత్రి వరకు పార్కింగ్ చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భారీ వాహనాలను ఇలా నిలిపి ఉంచడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు వాపోతున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మునిపల్లి(అందోల్): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని బుదేరా ఎస్ఐ రాజేశ్ నాయక్ ప్రజలను కోరారు. మండలంలోని బోడ్పట్‌పల్లి, బుదేరా, కంకోల్, చిన్నచల్మెడ గ్రామాలకు వెళ్లే రహదారిపై చిన్న కల్వర్టులను ఆదివారం పరిశీలించారు. కల్వర్టులపై నుంచి వరద ఉధృతంగా పారుతున్నాయని పారుతున్న నీటి నుంచి వెళ్లకూడదని చెప్పారు. అత్యవసరంగా ఉంటేనే బయటకు వెళ్లాలని అనవసరంగా ఇబ్బందులు పడవద్దని సూచించారు. విద్యుత్ స్తంభాలు, వాటి సపోర్టు వైర్లు, విద్యుత్ తీగలకు తగిలిన ఉన్న చెట్లను ముట్టుకోవద్దని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య నూతన కమిటీ ఎన్నిక

సంగారెడ్డి: పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం తోపాజీ అనంతకృష్ణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొంపల్లి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా నామ భాస్కర్, కోశాధికారిగా ఆమెటి భాస్కర్, వర్కింగ్ అధ్యక్షుడిగా పూర్ణచందర్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు.

విద్యుత్ స్తంభానికి సపోర్టుగా జేసీబీ



రాయికోడ్(అందోల్): రాయికోడ్‌లోని ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టుపై చెత్తా చెదారం పేరుకు పోయింది. దీంతో మహ్మద్‌పూర్ మార్గం గుండా వచ్చే వరద నీరు నిలిచిపోయింది. దీంతో పంచాయతీ సిబ్బంది జేసీబీ సహాయంతో కల్వర్టులో పేరుకుపోయిన చెత్తను తొలగించే క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం ప్రభావితమైంది. స్తంభం పడిపోతే పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందనే కారణంతో దానికి సపోర్టుగా జేసీబీ బ్యాక్ బకెట్‌ను ఆనించి పెట్టారు. ట్రాన్స్‌కో ఏఈ ముఖీద్ తమ సిబ్బందితో స్తంభం అడుగు భాగాన కాంక్రీట్ వేయించారు.

సంక్షిప్త వార్తలు

◆ యువకులు అన్ని రంగాల్లో రాణించాలి



రామచంద్రాపురం(పటాన్‌చెరు): యువకులు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం భారతీనగర్ డివిజన్ పరిధిలోని మాక్స్‌సొసైటీ కాలనీలో నిరంజన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి వివరించాలని కోరారు. యువకులు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గిరి, మాజీ ఎంపీటీసీ సభ్యులు తూర్పుశ్రీనివాస్, బెల్ ఏజీఎం శ్రీనివాస్, బెల్ కార్మిక సంఘం నాయకులు అశోక్, శ్రీనివాస్, నాయకులు కొల్లూరి శ్రీనివాస్, ఎల్లయ్య, నరేందర్, రామారావు, సుధీర్, రజనీష్‌గౌడ్ పాల్గొన్నారు.

◆ చాలీసా పారాయణం

పుల్‌కల్(అందోల్) : పుల్‌కల్ మండలం ముదిమాణిక్యం గ్రామంలో బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ప్రతీ వారం ఏర్పాటు చేసే ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

◆ ఐకమత్యంతోనే పద్మశాలీల అభివృద్ధి

సదాశివపేట(సంగారెడ్డి): పద్మశాలీలు ఐకమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని చేనేత సహకారం సంఘం భవనంలో పట్టణ సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి నక్క ప్రభాకర్‌లతో పాటు సభ్యులు ఆయనను శాలువాలతో సన్మానించారు. పట్టణంలోని జ్యోతి టాకీస్ సమీపంలోని బైపాస్‌రోడ్డులో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేసేందుకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పద్మశాలీలు చాలా వెనుకబడి ఉన్నారని, పేదలను ఆదుకునేందుకు కృషి చేస్తాన్నారు. 50 ఏళ్లు దాటిన పద్మశాలీలకు పింఛన్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తాన్నారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గందెమల్లే రాజు, జిల్లా అధ్యక్షుడు వేముల బాల్‌రాజ్, సంగారెడ్డి పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండు సత్యానారాయణ, మేకల జనార్దన్, అంబటి విశ్వనాథం, గుజ్జరీ అంజనేయులు, సిల్వరి వెంకటేశం, చింత అదర్శ్, మాదాసి నాగేష్, నాగారం పెంటయ్య, జనార్ధన్, బూస శేకర్, బిట్ల ప్రేమ్‌కుమార్, మారుతి, మనోహర్, రాములు పాల్గొన్నారు.

◆ లింగాయత్ సమాజ్ పాదయాత్ర

జహీరాబాద్: విశ్వశాంతి, లోక కల్యాణం కోసం వీర శైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో బడంపేటలోని రాచన్నస్వామి దేవాయలయానికి పాద యాత్ర నిర్వహించారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని రాచన్న దేవాయలం వద్ద డీసీఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్ పాదయాత్రను ప్రారంభించారు. కోహీర్ మండలంలోని బడంపేటలోని రాచన్నస్వామి దేవాలయానికి చేరుకున్న పాదయాత్రకు మాజీ ఎంపీ, బీజేపీ నేత బీబీ పాటిల్ స్వాగతం పలికారు. పాదయాత్రికులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆలయానికి వర్షంలోనే సమాజ్ సభ్యులు, మహిళలు, చిన్నారులు సుమారు 200 మంది పాదయాత్రలో పాల్గొన్నారు.

◆ తులసీరాం రాథోడ్‌కు సన్మానం

జహీరాబాద్ టౌన్: బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరాం రాథోడ్‌ను ఘనంగా సన్మానించారు. డాక్టరేట్ అవార్డు వచ్చిన సందర్భంగా మహీంద్ర కాలనీ పస్తాపూర్ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తులసీరాం 30 ఏళ్లుగా జాగో బంజారా పేరుతో గిరిజనులను చైతన్య పరిచేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహించారని చెప్పారు. ముఖ్యంగా విద్యా, ఆరోగ్యం, మూఢనమ్మకాల నిర్మూలనకు సదస్సులు నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా సామూహిక బసవేశ్వర ప్రార్థనలు నిర్వహించారు.

◆ హద్నూర్ ఎస్ఐకి సీఐగా పదోన్నతి

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని హద్నూర్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రామానాయుడుకి సీఐగా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆదివారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రామానాయుడు జూలై 2023న హద్నూర్ ఎస్ఐగా నియమితులయ్యారు. ఏడాదికి పైగా మండలంలో విధులు నిర్వహించిన ఆయన మంచి పేరు తెచ్చుకున్నారు.

వెంచర్ నిర్వాహకుల నిర్లక్ష్యం

- పైపులైన్ వేయకపోవడంతో నిలిచిన నీరు

మునిపల్లి(అందోల్): మండలంలోని తాటిపల్లి కొత్త బీసీ కాలనీలో వెంచర్ ఏర్పాటు చేసుకున్న నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా వర్షం పడిన సమయంలో ఇళ్ల చుట్టూ నీరు నిలుస్తోంది. మండలంలోని తాటిపల్లి గ్రామంలో ఆదివారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మురుగునీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పైపులైన్ ఏర్పాటు చేయాలని ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోయారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



నిలిచిన మురుగు నీరు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పటాన్‌చెరు: జిన్నారం జెడ్పీ ఉన్నత పాఠశాల (2003–04) బ్యాచ్‌కు చెందిన టెన్త్ విద్యార్థులు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యా బుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సత్కరించి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. హెచ్ఎం అబ్దుల్ రజాక్, వయాజుద్దీన్, అనంతరెడ్డి, గిరి, పెంచలయ్య, భిక్షపతి, శివకుమారి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని మారేపల్లిలో ఆదివారం ఓ ఫంక్షన్ హాల్లో 1999–2000 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న తనంలో విద్యను బోధించిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అప్పటి జ్ఞాపకాలను వారు నెమరవేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, గియాసోద్దీన్, బాలు పాల్గొన్నారు.